## క్లుప్తంగా


### పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు అశోక్‌వర్మ, ఉపాధ్యక్షురాలు సారిక

చిలుకూరు : పంచాయతీ కార్యదర్శుల సంఘం చిలుకూరు మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరె అశోక్‌వర్మ, ఉపాధ్యక్షురాలిగా సారిక, ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రవళిక, కోశాధికారిగా కవిత, మీడియా ప్రతినిధిగా రాము, గౌరవ సలహాదారుడిగా పూల శ్రీనులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామారావు, శోభన్‌బాబు, కార్తీక్, నవీన్, అవినాష్‌రెడ్డి, అంజయ్య, సౌమ్య, ఆకాంక్ష, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అంగుళం సుద్దముక్కపై ఆదిశంకరాచార్యుల ప్రతిమ



కోదాడఅర్బన్ : జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతిని పురస్కరించుకొని ఆయన ప్రతిమను కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మకళాకారుడు వెగ్గలం నరేష్‌చారి సోమవారం అంగుళం సుద్దముక్కపై ఆవిష్కరించారు. నరేష్ గతంలో దేవుళ్లు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ నాయకులు, సామాజిక అంశాలపై వివిధ ప్రతిమలను సుద్దముక్క, పెన్సిల్స్‌పై ఆవిష్కరించి ప్రశంసలు పొందారు. కాగా ఆది శంకరాచార్యుల ప్రతిమను ఆవిష్కరించిన నరేష్‌ను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

### ఘనంగా వీడ్కోలు సమావేశం

హుజూర్‌నగర్ : పట్టణంలోని విశ్వతేజ స్కూల్‌లో సోమవారం వీడ్కోలు సమావేశాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.శ్రీనివాస్, హెచ్‌ఎం ఊర్మిల, ఉపాధ్యాయినులు మనీషా, ఉషారాణి, జ్యోతి, రమాదేవి, జాగతి పట్టణ అధ్యక్షురాలు రహీమా, విద్యార్థులు పాల్గొన్నారు.

### 'కంటి వెలుగు' ప్రారంభం



23వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ వీరయ్య

హుజూర్‌నగర్ : కంటి వెలుగు పథకంతో దృష్టి లోపం పరిష్కారం అవుతుందని, కళ్ల సమస్యలు ఉన్నవారు కంటి వెలుగు కేంద్రాల్లో ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చని కౌన్సిలర్ జక్కుల వీరయ్య అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, ఆప్తోమెట్రీషియస్ మల్లిక, మాధవి, హెచ్‌ఎం యతిపతిరావు, వైద్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

### చెరువు శిఖం భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మత్స్య సహకార సంఘం సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 846లో ఉన్న నర్సయ్యగూడెం చెరువు శిఖం భూమికి హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ వీరయ్య కోరారు. సోమవారం ఆయన నేరేడుచర్ల తహసీల్దార్ సరితకు మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. చెరువు చుట్టు పక్కల ఉన్న రైతులు హద్దు రాళ్లను తొలగించి చెరువును ఆక్రమిస్తున్నారని, పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి హద్దు రాళ్లు ఏర్పాటు చేయడంతో పాటు చెరువు శిఖం భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆ సంఘం సభ్యులు నర్సింహ, సైదులు, సైదయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### నాయకుల పరామర్శ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మాజీ సర్పంచ్, సీపీఎం నాయకుడు పాదిల గోపయ్య భార్య పాదిల వెంకమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం సీపీఐ నాయకులు గన్నా చంద్రశేఖర్, మండవ వెంకటేశ్వర్లు, రవి, అంకరాజు, రామారావులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే సీపీఎం నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, పాండు, సైదులు, హుస్సేన్, మాశేశ్వరరెడ్డి, పుల్లయ్య, సైదులు, మంగమ్మ, భూలక్ష్మిలు.. వెంకమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

మునగాల: జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు కోరారు. సోమవారం మండలంలోని పలు ఐకేపీ కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఆయన రైతుసంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో రైతులు వేల బస్తాల ధాన్యాన్ని విక్రయించేందుకు ఆరబోసి ఉన్నారని, ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయ్యాయన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మామిడి, నిమ్మ తోటల కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని నష్టపోయిన రైతాంగానికి పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, చందా చంద్రయ్య, షేక్ సైదా, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, రైతుసంఘం మండల కమిటీ సభ్యులు గోపిరెడ్డి వెంకటరెడ్డి, రామిరెడ్డి, ప్రతాపరెడ్డి, రాములమ్మ పాల్గొన్నారు.



మునగాల : ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు



కోదాడరూరల్ : తొగర్రాయి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నడిగూడెంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు



మేళ్లచెరువు : ఐకేపీ కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

**ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం**

కోదాడరూరల్ : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించడం, కాంటాలు వేయడం, మిల్లులకు తరలించడంతో విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని గుడిబండ, తొగర్రాయి, గణపవరం, కాపుగల్లులో అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటలను, ధాన్యం రాసులను, మామిడి తోటలను స్థానిక రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వారు పరిశీలించి మాట్లాడారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ఇరవై రోజులు అవుతున్నా కాంటాలు వేయకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవని తొగర్రాయిలో 30 మంది రైతుల ధాన్యం రాసులు ఉంటే 10 మందికే టార్పాలిన్‌లు ఇచ్చారని తెలిపారు. అదే విధంగా గాలి దుమ్ములకు మామిడి తోటల్లో నేల రాలిన కాయలను పరిశీలించారు. అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారాన్ని అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, ఇర్ల సీతరాంరెడ్డి, లిక్కి వెంకటయ్య, మధు, సులోచనరావు, కాసాని రామారావు, ముత్తవరపు వీరయ్య, మంకెన రామారావు తదతరులు ఉన్నారు.

**రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**

నడిగూడెం : మండలంలో ఆదివారం కురిసిన గాలివానకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, వేణుగోపాలపురం గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు రేఖ తిరపయ్య, కిన్నెర వెంకన్న, కందుల సంజీవయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.

**గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి**

మేళ్లచెరువు : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, నాగారపు పాండులు సందర్శించి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన చేపట్టాలని, రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. వారి వెంట ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, పాండు నాయక్, హుస్సేన్, మంగమ్మ, శంభిరెడ్డి, సైదా తదితరులున్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు



పీఏసీఎస్ చైర్మన్‌లతో జిల్లా అధికారులు

కోదాడరూరల్: రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. సోమవారం కోదాడ తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పీఏసీఎస్ చైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచిన వెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలు వస్తున్నందున కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచి రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను పీఏసీఎస్ చైర్మన్లను అడగగా వారు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, డీసీఓ శ్రీధర్, సివిల్ సప్లయ్ డీఎం రాంపతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిరా, పీఏసీఎస్ చైర్మన్లు ఉన్నారు.

# వరి ఉత్పత్తిలో తెలంగాణది అగ్రస్థానం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



పాలకవీడు : జాన్‌పహాడ్ వద్ద లిఫ్ట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

పాలకవీడు : వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని జాన్‌పహాడ్ వద్ద కృష్ణానదిపై సాగునీటి లిఫ్ట్ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. లిఫ్ట్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.179 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రెండు వేల కోట్లతో ముక్త్యాల్ బ్రాంచ్ కెనాల్, వెల్లటూరు సాగునీటి లిఫ్ట్ నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చే యాసంగి సీజన్‌కు సాగునీరు అందేలా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. లిఫ్ట్ నిర్మాణం పూర్తయితే సుమారు ఐదువేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతీ గ్రామంలో జెండా పండుగ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ యరడ్ల సత్యనారాయణరెడ్డి, భూక్యా రవి, పసుపులేటి సైదులు, నేరేడు సైదులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్ డైరెక్టర్లు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**సీఎం సహాయ నిధి పేదలకు భరోసా**

నేరేడుచర్ల : సీఎం సహాయ నిధి పేద ప్రజలకు భరోసా నిలుస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడుచర్లకు చెందిన మాదవరెడ్డి, సావిత్రి, రామలింగంలకు రూ. 2,97500 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు కట్టా కళావతి, నాయకులు మార్కెండేయ, రమేష్‌బాబు ఉన్నారు.

**సతీష్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ**

గరిడేపల్లి : మండంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మహిళా సంఘ బంధం వీబీకే సభ్యుడు బండి సతీష్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం సతీష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే సైదిరెడ్డి పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి కొంత ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు ప్రసాద్, కీత జ్యోతిరామారావు, ఎంపీటీసీ నళినివెంకట్‌రెడ్డి, కడియం స్వప్నవెంకట్‌రెడ్డి, అజయ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

# కోదాడ కోర్టు భవనాల నిర్మాణానికి రూ.25 కోట్లు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ: కోదాడలో నాలుగు కోర్టుల భవన సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసిందని, త్వరలోనే భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తామని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. కోదాడ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి తాను చేసిన కృషికి ప్రభుత్వం ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. కోదాడకు అదనపు జిల్లా కోర్టును తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కోర్టు భవన సముదాయ నమూనాను ఆయన ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, మాజీ అధ్యక్షుడు ఈదుల కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాసనాయుడు, కార్యదర్శి సాదు శరత్‌బాబు, సీతారామరాజు, శ్రీధర్, చలం, వేజేళ్ల రంగారావు, గట్ల నరసింహారావు, బండారు రమేష్, దావిద్,వీరభద్రరావు, మందా వెంకటేశ్వర్లు, శరత్ కుమార్, నాగుల్ పాష తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : కోర్టు భవన నమూనాను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే బొల్లం తదితరులు



కోదాడరూరల్ : అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న పల్లె నాగేశ్వరరావు

**అంబేడ్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి**

కోదాడరూరల్ : యువత అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావులు అన్నారు. మండల పరిధిలోని కాపుగల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని వారు సోమవారం ప్రారంభించి మాట్లాడారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతో అనేక మంది ఉన్నత పదవులు అధిరోహిస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పదవులు అనుభవిస్తున్నారంటే అది అంబేడ్కర్ చలవేనని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పల్లె నాగేశ్వరరావును స్థానికులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

**ఆది శంకరాచార్యుల బోధనలు అనుసరణీయం**

కోదాడఅర్బన్ : ఆది శంకరాచార్యుల బోధనలు అనుసరణీయమని, సమసమాజ నిర్మాణానికి ఆయన బోధనలు మార్గదర్శకాలుగా నిలిచాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం కోదాడలో పట్టణానికి చెందిన శ్రీ కంచికామకోటి, పుష్పగిరి శారదాపీఠాల ధర్మాధికారి, త్రిశక్తి పీఠం పీఠాధిపతి విష్ణుబొట్ల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జగద్గురు ఆది శంకరాచార్యులు జయంతిని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, మైనార్టీలకు చెందిన ముగ్గురు దివ్యాంగులకు ట్రైసైకిళ్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు దివ్యాంగులతో పాటు పేద బ్రాహ్మణులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, మంత్రి ప్రగఢ భరతరావు, జొన్నాభట్ల నాగయ్యశాస్త్రి, మహంకాళీ రామప్ప శర్మ, వైదిక బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మంత్రమూర్తి శంకరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

చిలుకూరు : వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపునకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పాఠశాలలో విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు మంజూరుపై హర్షం

మునగాల : మండలంలోని గణపవరం వాగు, తాడువాయి గురప్ప వాగుపై నూతన బ్రిడ్జీల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం తాడువాయి వాగు వద్ద బ్రిడ్జి నిర్మించే ప్రాంతాన్ని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, నాయకులు పరిశీలించి మాట్లాడారు. వానకాలంలో గణపవరం, తాడువాయి వాగులు పొంగి ప్రజలు పడే ఇబ్బందుల విషయాన్ని తాము ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత శాఖ ఉన్నతాధికారులను సంప్రదించి గణపవరం వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.7 కోట్లు, తాడువాయి గురప్ప వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.60 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితీ అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, దొంగరి శ్రీనివాస్, తాడువాయి మాజీ సర్పంచ్‌లు లక్యానాయక్, జిల్లేపల్లి అరుణ, మల్లన్న యవసేన నాయకుడు సొంపంగు గోపి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చిర్ర శ్రీనివాస్, కోల ఆంజనేయులు, పేరల వెంకన్న, అధికారులు పాల్గొన్నారు.

### అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



చింతలపాలెంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ముస్లింలు

హుజూర్‌నగర్(చింతలపాలెం) : తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేస్తామని చేవెళ్లలో జరిగిన సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడాన్ని మండలంలోని ముస్లింలు ఖండించారు. సోమవారం చింతలపాలెం మండల కేంద్రంలో ముస్లింలు అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ముస్లిం యువకులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా, ఆర్థికంగా బలపడకుండా చేసే కుట్రలో భాగమే అమిత్‌షా వ్యాఖ్యలు అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మతీన్, షేక్ మైబెల్లి, షేక్ జయాదుద్దీన్, షబీల్, హుస్సేన్, రియాజ్, ఖాసీ, మతీన్, ఉమర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్లు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి



తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

చిలుకూరు : తమకు అన్ని అర్హతలు ఉన్నా డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించలేదని కనీసం తమకు ఇళ్ల స్థలాలు అయినా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం బేతవోలు సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అనర్హులకు ఇళ్లు కేటాయించారని, ప్రభుత్వం విచారణ చేపట్టి వారిని తొలగించి అర్హులకు కేటాయించాలని కోరారు. ఎస్సీలకు 29 మందిని గుర్తించి 29 ఇళ్లు కేటాయించారని అది డ్రా ఎలా అవుతుందని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీంతో తహసీల్దార్ రాజేశ్వరి స్పందించి నిబంధనల ప్రకారమే ఇళ్లు పంపిణీ చేశామన్నారు. గ్రామ ప్రజల కోరుతున్న ఇళ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నెమ్మాది సైదాబాబు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 'డార్విన్' పాఠ్యాంశాన్ని తొలగించడం అమానుషం

నేరేడుచర్ల: సీబీఎస్ సిలబస్‌లో డార్విన్ పరిణామ సిద్ధాంతం అనే పాఠ్యాంశాన్ని తొలగించడం అమానుషమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం నేరేడుచర్ల ఆరిబండి భవనంలో జరిగిన అఖిల పక్ష నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి కవులు, రచయితలు, లౌకికవాదులు, జర్నలిస్టులు, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యం, సామ్యవాదం, మత సమరస్యాన్ని కాలరాస్తుందన్నారు. తొలగించిన పాఠ్యాంశాన్ని పునరుద్ధరించాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాయని హెచ్చరించారు. సమావేశంలో అఖిల పక్ష నాయకులు ధనుంజయనాయుడు, నగేష్, అనంత్ ప్రకాశ్, సైదులు, నవీన్, రామ్మూర్తి, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, సతీష్‌రెడ్డి, నాగార్జున, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు

# మట్టపల్లి బ్రహ్మోత్సవాలపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకారెడ్డి

హుజూర్‌నగర్ రూరల్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి మహాక్షేత్రంలో మేనెల 3నుంచి 6వ తేదీ వరకు జరిగే స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆర్డీఓ వెంకారెడ్డి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ కులాల అన్నదానసత్రాల కమిటీల సభ్యులు ఉత్సవాల విజయవంతానికై చేసిన సూచనలను విన్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన మట్టపల్లి క్షేత్రంలో అన్నిశాఖల అధికారులతో స్థల పరిశీలన, ఏర్పాట్లపై సమీక్షను మరోసారి నిర్వహించి అనంతరం వారం రోజుల్లో అన్నిఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటుమన్నారు. ఈ సమావేశంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, చెన్నూరు మట్టపల్లిరావు, ఎండోమెంట్ కమీషనర్ మహేంద్రకుమార్, జడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీడీఓ జానకిరాములు, ఎస్ఐ ఇరుగురవి, సర్పంచ్‌లు విజయలక్ష్మీవెంకటరమణ, ఈఓ నవీన్, క్రిష్ణానాయక్, వివిధకులాల సత్రకమిటీసభ్యులు వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, పీసీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్‌లో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ, పట్టణంలో ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఎంపీ ఉత్తమ్, మాజీ ఎమ్మెల్యే పద్మావతి పాల్గొంటారని తెలిపారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘాలు, పట్టణ, మండల కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా మేడే ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.గురవయ్య, జి.కరుణాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, నాయకులు జె.మల్లయ్య, పి.రామరాజు, రాము, జానయ్య, పి.రామ్మూర్తి, జి.రాము, కె.మహేష్, ఆర్.రాము, సైదా, హనుమ, రాజు, అచ్చమ్మ, శివపార్వతి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న

### గ్రామాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలి

నేరేడుచర్ల : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. సోమవారం మండలంలోని చిల్లెపల్లి గ్రామంలో జరిగిన ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, వెంకటరమణ, శేఖర్, రమేష్, ప్రసాద్ ఉన్నారు.

**విజయవంతం చేయాలి**

మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని ఓంకార్ భవన్‌లో సోమవారం జరిగిన సీపీఎం మండల సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మాట్లాడారు. మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మామిడి నాగ సైదులు, శ్రీధర్, ధనుంజయగౌడ్, రాణమ్మ, రాములమ్మ, అప్పరావు, సైదులు ఉన్నారు.

# రెగ్యులరైజ్ చేయాలని సీఎంకు పోస్టుకార్డులు



కోదాడరూరల్ : పోస్టుకార్డులు చూపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



హుజూర్‌నగర్‌రూరల్ : పోస్ట్‌కార్డులతో నిరసన తెలుపుతున్న జూనియర్ కార్యదర్శులు



గరిడేపల్లిలో..

కోదాడరూరల్ : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కోదాడ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపించారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పోస్టుకార్డులు చూపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటనారాయణ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ పూర్తయిన తర్వాత కూడా తమను రెగ్యులరైజ్ చేయకపోవడం బాధకరమన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, వీరబాబు, బాలరాజు, ఉపేందర్, నాగలక్ష్మి, కావ్య, స్వాతి, కవిత ఉన్నారు.

చిలుకూరు : బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయినా నేటికీ తమను రెగ్యులరైజ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా పోస్టుకార్డులు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేసేంతవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామారావు, శోభన్‌బాబు, కార్తీక్, కవిత, సారిక, అశోక్, నవీన్, అవినాష్‌రెడ్డి, అంజయ్య, ప్రవళిక, సౌమ్య, ఆకాంక్ష, రాము, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : నాలుగేళ్ల సర్వీస్ పూర్తయినందున తమని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మవారం మండల పరిషత్ కార్యాలయంలో పోస్ట్ కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు పోస్ట్‌కార్డులు పంపారు. కార్యక్రమంలో కార్యదర్శులు, బొమ్మగాని నరేష్, మేకల శేఖర్, బాల్దూరి ఇందిరా, మాతంగి రేణుక, సుస్మిత, సునీత, కపిల్, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి చేసుకున్న తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం గరిడేపల్లి మండలానికి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపించారు. కార్యక్రమంలో కార్యదర్శులు సైదా, శివకుమార్, బాలాజి, సాయిబాబ, శ్రీనివాస్, నాగేంద్రబాబు, వినోద, రమ్య, సుమిత్ర, రేణుక, జానకమ్మ తదితరులు ఉన్నారు.